విద్యాకానుక కిట్ల నాణ్యత– విద్యార్థుల సంఖ్యా పెరుగుదల

విద్యా కానుక ద్వారా ఇస్తున్న కిట్లలో ప్రతియేటా ఒకవైపు నాణ్యత పెంచుకుంటూ పోతున్నాం. మరోవైపున విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతూ పోతుంది. ఇలా నాణ్యత పెంచే కొద్ది, విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్దీ, విద్యాకానుక పథకం మీద పెడుతున్న ఖర్చు కూడా పెరుగుతూ పోతుంది. అయినప్పటికీ ఎక్కడా కూడా మీ జగన్.. అంటే ఆ పిల్లలకు మేనమామ ఎక్కడా వెనుకడుగు వేయలేదని ఆ పిల్లలకు తెలియజేస్తున్నాను. నా చెల్లెమ్మలకు అంటే ఆ పిల్లల తల్లులకు తెలియజేస్తున్నాను.

మూడేళ్లలో పెరుగుతూ వస్తున్న కిట్ ఖరీదు....

మొట్టమొదటి సంవత్సరం 2020–21 విద్యా సంవత్సరంలో సగటున ఒక్కో కి ట్‌కు రూ.1531ఖర్చు చేశాం. మొత్తంగా 42,34,322 మంది పిల్లలకు రూ.650 కోట్లు ఖర్చు చేస్తూ ఆ ఏడాది విద్యాకానుక కిట్‌లు అందజేశాం.

ఆ తర్వాత 2021–22లో ఒక్కో కిట్‌కు సగటున రూ.1726 ఖర్చు చేస్తూ..45,71,051 మంది పిల్లలకు రూ.790 కోట్లు వ్యయంతో విద్యాకానుక కిట్లు అందజేశాం.

ఈ సంవత్సరం మూడో ఏడాదికి వచ్చేసరికి... ఏకంగా ఒక్కో కిట్టుకు రూ.1964 ఖర్చైంది. అందే దాదాపు రూ.2 వేలు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్లలో చేరుతారని భావిస్తున్నాం. వాళ్లను కూడా దృష్టిలో పెట్టుకుని దాదాపు 47 లక్షల మంది పిల్లలకు విద్యా కానుక కిట్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నాం. దీనికోసం రూ.931 కోట్లు ఖర్చు చేయబోతున్నాం.

విద్యా కానుక కిట్‌లో ప్రతి విద్యార్థికి కూడా ఉచితంగా కుట్టుకూలి డబ్బులతో సహా 3 జతల యూనిఫామ్, మంచి క్వాలిటీతో స్కూల్ బ్యాగు, పిల్లలకు సులభంగా అర్ధమయ్యేందుకు ఒక పేజీ ఇంగ్లీషు, ఒక పేజీ తెలుగు ఉండే విధంగా బైలింగువల్ టెక్స్ట్‌బుక్స్‌తో పాటు నోట్ బుక్స్, వర్క్‌బుక్స్, బెల్టు, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు ఇస్తున్నాం. వీటన్నింటితో పాటు గత సంవత్సరం పిల్లలకు డిక్షనరీలు ఇచ్చాం. ఆ డిక్షనరీలు ఎవరైనా పోగొట్టుకున్నా... కొత్తగా ఎవరైనా ప్రభుత్వ బడులలో చేరుతున్నా వాళ్లందరికీ మరలా ఆక్స్‌పర్డ్ ఇంగ్లీషు డిక్షనరీలు చేతిలో పెట్టే కార్యక్రమం చేస్తున్నాం.

ఇన్ని మెరుగైన కార్యక్రమాలు విద్యారంగంలో జరుగుతున్నాయి.... ఎప్పుడూ కూడా జరగని విధంగా మార్పులు జరుగుతున్నాయి కాబట్టి ఈ రోజు విద్యావ్యవస్థ గొప్ప మలుపు తిరుగుతోంది.

గతంలో తల్లిదండ్రుల ఇబ్బందులు...

ఇంతకముందు ఇదే రకంగా స్కూళ్లు తెరవగానే పిల్లలకు యూనిఫామ్‌లు కొనాలన్నా, బ్యాగులు కొనాలన్నా, మంచి పాఠ్యపుస్తకాలు ఇవ్వాలనుకున్నా, మంచి బూట్లు, సాక్సులు, బెల్టు ఇవ్వాలంటే తల్లిదండ్రులు ఇంతింత డబ్బులు ఖర్చుపెట్టలేని పరిస్థితి. ఫలితంగా ఆ తల్లిదండ్రులు పిల్లల చదువులు మీద ధ్యాస పెట్టని పరిస్థితి. అలాంటి పరిస్థితి ఉండకూడదన్న ఉద్దేశ్యంతో ఆ తల్లిదండ్రుల మీద ఏమాత్రం భారం పడకుండా.. ప్రతి పిల్లవాడికి మంచి జరిపించాలని విద్యాకానుక కిట్లు అందజేస్తున్నాం.

ఇదంతా ఎందుకు చేస్తున్నామంటే....

ఇదంతా ఎందుకు చేస్తున్నామంటే కారణం... మన రాష్ట్రంలో బడిమానేసే పిల్లలు తగ్గాలని. చదువుకునే పిల్లలు పెరగాలి. ఎందుక ఈ కార్యక్రమాలు చేస్తున్నామంటే.. బడికి పంపేలా, పెద్ద చదువులను చదివించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని చేస్తున్నాం.

ప్రతి ఇంట్లో అభివృద్ధి, ఆనందం – నా సంకల్పం..

ఈ తరం వచ్చే తరం పేదరికం అనే సంకెళ్లను తెంచుకోవాలి, సామాజిక, ఆర్థిక ఆంతరాలు తగ్గాలి. పెద్ద చదువులు, మంచి చదువులు, ఇంగ్లీషు మీడియం చదువులు పేదింటి పిల్లలకు అందాలి. అప్పుడే ఆ విద్యా విప్లవంలో మన రాష్ట్రంలో ప్రతి ఇంట్లో కూడా ఆనందాన్ని చూస్తాం. ప్రతి ఇంట్లో కూడా అభివృద్ధిని చూడగలుగుతాం. ఇది నా సంకల్పం.. మీ మేనమామ సంకల్పం. నా చెల్లెమ్మలకు ఓ మంచి అన్నయ్య సంకల్పం అని తెలియజేస్తున్నాను.

ఈ రోజు విద్యారంగంలో ఇన్ని రకాలుగా మార్పులు చేశాం.